


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 12 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 7


# అటవీ అమరవీరుల త్యాగం మరువలేనిది : డాక్టర్ మట్టా

- అమరవీరుల స్తూపానికి ఘన నివాళులు



**సత్తుపల్లి సెప్టెంబర్11(ప్రజా జ్యోతి)** అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరైనారు. అటవీ అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అటవీ అమరవీరుల జ్ఞాపకార్థం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిని కాపాడటం ఎందరో ప్రాణాలు కోల్పోయారని వారి త్యాగం మరువలేని అన్నారు. అనంతరం అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ అడవుల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అటవీ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ వైద్యానికి కొత్త బలం..

# ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల విస్తరణ

- కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక పర్యవేక్షణ తో ఆధునిక వైద్య సేవలకు శ్రీకారం
- మంత్రుల ప్రత్యేక శ్రద్ధతో సౌకర్యాల విస్తరణ.. ప్రజలకు మరింత చేరువైన నాణ్యమైన వైద్యం
- త్వరలో ఎంఆర్ఐ సేవలు.. ఇప్పటికే అందుబాటులోకి మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు
- రోగిని కదిలించాల్సిన అవసరం లేకుండా పడక వద్దే ఎక్స్‌రే
- కలర్ డాప్లర్, కాంట్రాస్ట్ సీటీ,హెచ్ఆర్ సీటీతో అధునాతన నిర్ధారణ సేవలు
- మాతా శిశు సంరక్షణ కేంద్రంలో 16,961 స్కాన్లు 546 టిఫ్ఫా స్కాన్లతో గర్భిణులకు ప్రత్యేక భరోసా
- రేడియాలజీ సేవలకు నిపుణుల బలం ఖాళీల భర్తీకి చర్యలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఆసుపత్రి అంటే సాధారణ వైద్యం మాత్రమే అనే భావనను మార్చేలా ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో వైద్య సేవలు క్రమంగా విస్తరిస్తున్నాయి. ఆధునిక వైద్య పరీక్షలు, అధునాతన స్కానింగ్ సదుపాయాలు, రేడియాలజీ సేవలు, మాతా శిశు సంరక్షణ, అత్యవసర రోగులకు పడక వద్దే పరీక్షలు వంటి అనేక సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు నాణ్యమైన వైద్యం మరింత చేరువవుతోంది. ఖరీదైన పరీక్షల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనే అనేక ఆధునిక సేవలు అందుతున్నాయి.జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆసుపత్రిలోని అవసరాలను గుర్తించడం, వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకు రావడం, వాటికి అవసరమైన మౌళిక వసతులు కల్పించడం, వైద్య నిపుణుల కొరతను అధిగమించడం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల విస్తరణకు

మిగతా 2 లో...

# కొత్త క్రిమినల్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కొత్త క్రిమినల్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.కొత్త క్రిమినల్ చట్టాలు–2023 అమలులోకి వచ్చిన నేపథ్యంలో 500 మంది సిటీ అర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు, సిబ్బందికి చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు గత వారం రోజులుగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని (సిటీసి) సిటీ ట్రైనింగ్ సెంటర్ నిర్వహించారు.ఈ శిక్షణలో భారతీయ న్యాయ సంహిత–2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత–2023, భారతీయ సాక్ష్య అధినియమం–2023 లోని ముఖ్యమైన నిబంధనలు, కొత్త చట్టాల ప్రకారం కేసుల నమోదు,దర్యాప్తు విధానం, సాక్ష్యాల సేకరణ, డిజిటల్ మరియు ఎలక్ట్రానిక్ సాక్ష్యాల ప్రాధాన్యత,బాధితుల హక్కులు,అరెస్టు–రిమాండ్ ప్రక్రియ, కోర్టు విచారణ తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. కొత్త చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తును మరింత శాస్త్రీయంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించే విధానాలపై అధికారులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వండం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా కొత్త చట్టాల అమలులో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు,దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో సిటీసి ఏసీపీ హరినాద్ బాబు,ఆర్ ఐ నాగుల్ మీరా పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరపండి

- ఏ.సి.పి వసుంధర యాదవ్



**సత్తుపల్లి సెప్టెంబర్11(ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐ.పి.ఎస్ అన్నారు. శుక్రవారం గణేష్ నవరాత్రులు సందర్భంగా ఏ.సి.పి కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ మండపాలు నిర్వహించేవాళ్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తిశ్రద్ధలతో ,సోదర భావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, భద్రత నియమాలు పాటించాలని, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండపాలు నిర్వహించేవారు పోలీస్ శాఖ పోర్టల్ policeportal.tspolice.gov.in వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని కోరినారు. విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు, ఊరేగింపులు, నిమజ్జనం, తదితర కార్యక్రమాలను ముందస్తు ప్రణాళికతో నిర్వహించే అవకాశం ఉంటుందని అన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,విద్యుత్ కనెక్షన్లు వైరింగ్ నిపుణులతో తనిఖీ చేయించాలని వారికి సూచించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అవసరమైన అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచాలని, మండపాల వద్ద అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేందుకు మార్గాలను ఎట్టి పరిస్థితులను మూసి వేయకూడదని

మిగతా 2 లో...

# దేశవ్యాప్తంగా లంచ్ అవర్ నిరసనలతో హోరెత్తిన బ్యాంక్ సమ్మె

- 5 రోజుల పని దినాలు అమలు చేయాలని యు ఎఫ్ బి యు డిమాండ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పని దినాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది బ్యాంక్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఖమ్మం నగరం పరిధిలోని బ్యాంక్ శాఖల్లో విధులు బహిష్కరించిన ఉద్యోగులు, ఆయా ప్రధాన కార్యాలయాల ఎదుట లంచ్ అవర్ నిరసన కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహించి నినాదాలతో హోరెత్తించారు. గత 11 ఏళ్లుగా రోజుకు 14 నుంచి 15 గంటల పాటు అదనపు పని ఒత్తిడితో ఉద్యోగులు

మిగతా 2 లో...

## గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరపండి



(మొదటి పేజీ తరువాయి...)

స్పష్టం చేశారు. మండపాల వద్ద భక్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణ, పార్కింగ్ ,ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్లు చేసుకోవాలని, డీజే లు సౌండ్ సిస్టం వినియోగంలో ప్రభుత్వ నిబంధనలో తప్పనిసరిగా పాటించాలని, అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బంది కలిగించవద్దని నిర్వాహకులకు సూచించారు. రాత్రి వేళలో శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలు నిర్వహించకుండా,నిబంధనల పాటించాలని,విగ్రహాల ఊరేగింపు నిమజ్జనా కార్యక్రమం ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులతో సమన్వయంగా చేసుకోవాలని సూచించారు. ఊరేగింపులో పాల్గొనేవారు క్రమశిక్షణతో ఉండాలన్నారు. నిమజ్జన సమయంలో నీటిలోకి తొందరపడి వెళ్ళవద్దని, అత్యవసర సమయాల్లో 100 కి కాల్ చేయాలని, పోలీస్ సహకారాలు తీసుకోవాలని సూచించారు. మండపాలు నిర్వహించేవారు వారి ఫోన్ నెంబర్లు,రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేపించాలని, మండపాలు పెట్టే ప్రదేశాలు సంబంధిత వ్యక్తుల నుండి అభ్యంతర లేదని ధ్రువీకరణ పత్రం, వివాద స్థలాలలో విగ్రహాలు ప్రతిష్టించవద్దని, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీగా ఉండే రహదారులపై విగ్రహాలు ఏర్పాటు చేయవద్దని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు నాణ్యమైన విద్యుత్ తీగలను పరికరాలను ఉపయోగించాలని, మండపాల వద్ద డిజె లకు అనుమతి లేనందున,రెండు మైక్ తో కూడిన స్పీకర్లు మాత్రమే అనుమతించబడతాయని, అదేవిధంగా ఉదయం 06:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు సమయాలను అనుసరించి మైక్ సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని వివరించారు. మండపాలలో అసభ్యకరమైన నృత్యాలు, కార్యక్రమాలు నిర్వహించవద్దని, కనీసం ఇద్దర సభ్యులు 24 గంటలు మండపాల్లో ఉండేవిధంగా చూడాలని, నోటీసు బోర్డును పాయింట్ బుక్ ఏర్పాటుచేసి, తప్పనిసరిగా నిర్వాహకుల సంప్రదింపు నెంబర్లు వివరాలు పొందుపరచాలని, అగ్ని ప్రమాదాలను నివారించడానికి ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా ఫైర్ ప్రూఫ్ ఉండేలా చూసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. అనంతరం ఫైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి,ఎస్ ఐ లు కవిత, అశోక్ ,ప్రదీప్ ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దేశవ్యాప్తంగా లంచ్ అవర్ నిరసనలతో హోరెత్తిన బ్యాంక్ సమ్మె

(మొదటి పేజీ తరువాయి...)

తీవ్ర మానసిక, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారానికి 5 రోజుల పని విధానం ఏకైక పరిష్కారమని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. 2024లో జరిగిన 12వ ద్వైపాక్షిక (బైపార్టితే ) ఒప్పందంలో ఈ డిమాండ్‌ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నేటికీ తుది నిర్ణయం తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సెప్టెంబర్ 9, 10తేదీల్లో సెంట్రల్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చలు సైతం విఫలమవ్వడంతోనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. **సమ్మెలోని ప్రధాన డిమాండ్లు:** 5 రోజుల పని దినాలు: వారానికి 5 రోజుల పని విధానాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే అమలు చేయాలి.వివక్షాపూరిత పి ఎల్ ఐ ఉపసంహరణ: పెర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ పంపిణీలో స్కేల్–III వరకు ఒక రకంగా, స్కేల్–IV అంతకంటే పైస్థాయి అధికారులకు మరోలా వివక్ష చూపే విధానాన్ని ఉపసంహరించి, ఐ బి ఏ ఆధ్వర్యంలో సమగ్ర చర్చలు జరపాలి. పెండింగ్ సమస్యల పరిష్కారం: బ్యాంకింగ్ రంగంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మిగిలిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో యు ఎఫ్ బి యు నాయకులు ఎస్.కె. ఇబ్రహీం, టి. రాజేష్, కె. రాంబాబు, శ్రీకాంత్, ఆర్. శివకుమార్, జి. వెంకటరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.ట్రేడ్ యూనియన్ల పూర్తి మద్దతు: ఉద్యోగుల సమ్మెకు పలు కార్మిక సంఘాలు సంపూర్ణ సంఘీభావం ప్రకటించాయి. సిఐటియు నాయకులు కళ్యాణం వెంకటేశ్వర్లు,ఎఐయుటియుసి జిల్లా అధ్యక్షుడు సింగి నరసింహారావు,ఎఐటియుసి మహిళా నాయకురాలు సీతా మహాలక్షి ,బిఎస్ఎన్ఎల్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు తిరుమలాచారి, టియుసిఐ జిల్లా కార్యదర్శి సి హెచ్. పుల్లయ్యలు పాల్గొని బ్యాంక్ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తమ మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

## ప్రభుత్వ వైద్యానికి కొత్త బలం..

# ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల విస్తరణ

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్ర మంత్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటంతో ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల బలోపేతానికి మరింత ఊతం లభిస్తోంది.

**మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు అందుబాటులోకి:**

ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రికి కొత్తగా మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలుఅందుబాటులోకి వచ్చాయి. దీంతో అవసరమైన రోగులకు వేగంగా అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితిని బట్టి పరీక్షలు నిర్వహించేందుకు ఈ పోర్టబుల్ యంత్రాలు ఎంతోఉపయోగపడుతున్నాయఅత్యవసర పరిస్థితుల్లో రోగిని ఒక విభాగం నుంచి మరో విభాగానికి తరలించాల్సిన అవసరాన్ని తగ్గిస్తూ, వైద్యుల సూచన మేరకు అవసరమైన ప్రదేశంలోనే పరీక్ష నిర్వహించే వెసులుబాటు ఏర్పడుతోంది.

**త్వరలో ఎంఆర్ఐ.. కలెక్టర్ చొరవతో సివిల్ పనులు వేగవంతం:**

ఖమ్మం సర్వజనాసుపత్రిలో త్వరలో ఎంఆర్ఐ యంత్రం అందుబాటులోకి రానుంది. ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక చొరవతో వేగంగా పూర్తి చేస్తున్నారు. ఎంఆర్ఐ యంత్రానికి అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యంత్రం ఏర్పాటు చేసిన తర్వాత అది నిరంతరాయంగా ప్రజలకు సేవలందించేలా అవసరమైన మౌళిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేస్తున్నారు.మెదడు,వెన్నెముకకీళ్ళు,కండరాలు,అంతర్గత అవయవాలు, తదితర ప్రాంతాలకు సంబంధించిన అనేక సమస్యలను గుర్తించడంలో ఎంఆర్ఐ పరీక్ష ఉపయోగపడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవ అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు అధిక వ్యయంతో కూడిన ప్రైవేటు పరీక్షల భారం తగ్గనుంది.

**పడక వద్దే ఎక్స్‌రే తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి ఉపశమనం:**

సర్వజనాసుపత్రిలో పోర్టబుల్ ఎక్స్‌రే, స్థిర ఎక్స్‌రే సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఓపీ, ఐపీ రోగులకు అవసరాన్ని బట్టి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రం అందుబాటులో ఉండటం వల్ల కదలలేని రోగులను పడక నుంచి ఎక్స్‌రే విభాగానికి తీసుకెళ్లాల్సిన అవసరం తగ్గింది. రోగిని పడకపైనే ఉంచి అవసరమైన సమయంలో అక్కడికక్కడే ఎక్స్‌రే తీసే సదుపాయం ఏర్పడింది.తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు,అత్యవసర చికిత్స పొందుతున్నవారు, కదలడానికి ఇబ్బంది ఉన్న రోగులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా మారింది. రోగిని తరలించే సమయంలో కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంతో పాటు వైద్యులకు త్వరగా పరీక్షా ఫలితాలు అందే అవకాశం ఏర్పడింది. అదనంగా ఓపీ, ఐపీ సేవలకు ఎక్స్‌రే యంత్రాలను వినియోగిస్తున్నారు. టీ–హబ్‌లో అదనపు ఎక్స్‌రే యంత్రంతో పాటు మామోగ్రఫీ, స్కానింగ్ సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.

**మాతా శిశు సంరక్షణలో 16,961 స్కాన్లు:**

గర్భిణీలు, శిశువుల ఆరోగ్య సంరక్షణకు ఖమ్మం మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 16,961 స్కాన్లు నిర్వహించారు. వీటిలో 8,945 ఓబీజీ స్కాన్లు , 5,417 ఉదర భాగం స్కాన్లు , 546 టిఫ్ఫా స్కాన్లు, 2,053 చిన్నారుల స్కాన్లు ఉన్నాయి.నెలవారీగా పరిశీలిస్తే ఓబీజీ స్కాన్లు జనవరిలో 910 నుంచి ఆగస్టులో 1,329కు పెరిగాయి. ఉదర భాగం స్కాన్లు జనవరిలో 455 ఉండగా జూలైలో 999కు చేరాయి. చిన్నారులకు నిర్వహించిన స్కాన్లు ఆగస్టులో 388కు చేరాయి.ఇది మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పరీక్షా సేవల వినియోగం పెరుగుతున్నదానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**కలర్ డాప్లర్‌తో రక్తనాళాల సమస్యలకు ముందస్తు గుర్తింపు:**

సర్వజనాసుపత్రిలో కలర్ డాప్లర్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. రక్త నాళాల్లో రక్తప్రసరణను పరిశీలించడం,రక్త నాళాల్లో ఏర్పడే అడ్డంకులను గుర్తించడం వంటి వాటికి ఈ పరీక్ష ఉపయోగపడు తుంది. రక్తనాళాల్లో కొవ్వు నిల్వలు లేదా ఇతర కారణాలతో ఏర్పడే అడ్డంకులను గుర్తించేందుకు కలర్ డాప్లర్ సహాయపడు తుంది. డీప్ వీన్ థ్రాంబోసిస్, సిరలకు సంబంధించిన సమస్యలు,ధమనుల్లో రక్తం గడ్డకట్టడం వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్ష ఉపయోగపడుతుంది.సకాలంలో వ్యాధిని గుర్తించి అవసరమైన వైద్య చికిత్స లేదా శస్త్రచికిత్స అందించడం ద్వారా చేతులు,కాళ్లకు కలిగే నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుంది. ప్రైవేటు వైద్య కేంద్రాల్లో ఒక్కో పరీక్షకు సుమారు రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకు ఖర్చయ్యే సేవను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురావడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతోంది.

**కాంట్రాస్ట్ సీటీ.. హెచ్ఆర్ సీటీ సేవలు:**

సర్వజనాసుపత్రిలో కాంట్రాస్ట్ సీటీ స్కాన్ సేవలు నిరంతరాయంగా అందిస్తున్నారు. పగలు, రాత్రి మూడు షిఫ్టుల్లో సేవలు కొనసాగిస్తూ అవసరమైన రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కణతులు, వివిధ అవయవాల స్థితిగతులు,ప్రమాదాల్లో గాయాల తీవ్రత వంటి అంశాలను తెలుసుకోవడంలో సీటీ స్కాన్ కీలకంగా ఉంటుంది. హెచ్ఆర్ సీటీ స్కాన్ ద్వారా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులను స్పష్టంగా గుర్తించే అవకాశం ఉంటుంది.మెదడు సంబంధిత వ్యాధులు,పక్షవాతం, మెదడు కణుతులు, ప్రమాదాల్లో గాయాలు తదితర సమస్యలను గుర్తించడంలో కూడా సీటీ స్కాన్ సేవలు ఉపయోగపడు తున్నాయి. ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రి లోనే అందుబాటులో ఉండటం వల్ల రోగులు బయటకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతోంది.

**రేడియాలజీ సేవలకు నిపుణుల బలం:**

గతంలో రేడియాలజిస్టుల కొరత కారణంగా రేడియాలజీ సేవల నిర్వహణలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. సమస్య తీవ్రతను గుర్తించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక చొరవ తీసుకుని రేడియాలజీ సేవలను బలోపేతం చేసే చర్యలు చేపట్టారు. ఇటీవల డాక్టర్ సురేందర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధుల్లో చేరారు. దీంతో రేడియాలజీ విభాగానికి మరింత నిపుణుల బలం చేకూరింది.అదే విధంగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా,పరిధిలోని వైద్య నిపుణుడు డాక్టర్ మురళీకృష్ణను సర్వజనాసుపత్రికి కేటాయించేలా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఫలితంగా రేడియాలజీ సేవలు మరింత పటిష్టమై ప్రజలకు నాణ్యమైన నిర్ధారణ సేవలు అందించే అవకాశం ఏర్పడింది.

**వైద్య సిబ్బంది ఖాళీల భర్తీకి చర్యలు:**

ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన మానవ వనరులపై కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు చేపట్టారు. వైద్య పరికరాలు అందుబాటులో ఉండటంతో పాటు వాటిని సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన వైద్య నిపుణుల సేవలు కూడా అందుబాటులోకి రావడం ద్వారా ఆసుపత్రి వైద్య సామర్థ్యం మరింత పెరుగుతోంది.

**పరికరం రావడమే కాదు,నిరంతర సేవలు అందించడమే లక్ష్యం:**

కొత్త వైద్య పరికరాలు అందుబాటులోకి రావడం ఒక దశ మాత్రమే. వాటిని ప్రజలకు నిరంతరం ఉపయోగపడేలా చేయడం మరింత ముఖ్యమైన అంశం. ఈ దిశగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.యంత్రాల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులు,విద్యుత్ సదుపాయాలు, వైద్య నిపుణుల అందుబాటు, సిబ్బంది ఖాళీల భర్తీ వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు.దీంతో ఆసుపత్రిలో వైద్య పరికరాలు అందుబాటు లో ఉండటమే కాకుండా వాటి ద్వారా ప్రజలకు నిరంతర సేవలు అందే పరిస్థితి ఏర్పడుతున్నది. పేదలకు ఆర్థిక భారం తగ్గిస్తూ.. నాణ్యమైన వైద్యం: అత్యాధునిక పరీక్షలు అందుబాటులోకి రావడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద,మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఆర్థిక భరోసా లభిస్తోంది.అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్, సీటీ స్కాన్, హెచ్ఆర్ సీటీ,మామోగ్రఫీ, టిఫ్ఫా వంటి అనేక సేవలు అందుబాటులో ఉండటంతో ఖరీదైన ప్రైవేటు పరీక్షా కేంద్రాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతోంది. గర్భిణీల నుంచి చిన్నారుల వరకు, సాధారణ రోగుల నుంచి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి వరకు వివిధ వర్గాలకు అవసరమైన వైద్య సేవలను ఒకే ప్రభుత్వ వైద్య వ్యవస్థలో అందించే దిశగా ఆసుపత్రి ముందుకు సాగుతోంది.

**ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం:**

ఆసుపత్రిలో అందుబాటులోకి వస్తున్న కొత్త సేవలను ప్రజలు క్రమంగా వినియోగించు కుంటున్నారు. జనవరి నుంచి ఆగస్టు వరకు అల్ట్రాసౌండ్ సేవల్లో నమోదైన 13,816 పరీక్షలు, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహించిన 16,961 స్కాన్లు దీనికి నిదర్శనం.అత్యాధునిక పరీక్షా సదుపాయాలు,వైద్య నిపుణుల సేవలు, నిరంతర రేడియాలజీ సేవలు, అత్యవసర రోగులకు పడక వద్దే ఎక్స్‌రే వంటి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతోంది.

**ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. ప్రభుత్వ సేవలను వినియోగించుకోండి:**

ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అయ్యే వరకు వేచి చూడకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించు కోవడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. వైద్యుల సూచన మేరకు అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్, సీటీ స్కాన్, హెచ్ఆర్ సీటీ, మామోగ్రఫీ వంటి పరీక్షలను వినియోగించుకోవాలి.గర్భిణీలు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అందుబాటులో ఉన్న ఓబీజీ,టిఫ్ఫా, ఇతర స్కానింగ్ సేవలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలి.శిశువు ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకుని అవసరమైన వైద్య ప్రణాళిక రూపొందించు కోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకోవచ్చు.

**ప్రభుత్వ ఆసుపత్రి.. ప్రజల ఆరోగ్యానికి భరోసా:**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో వైద్య సదుపాయాలు విస్తరిస్తున్నాయి. కొత్త పరికరాలు, అధునాతన పరీక్షలు, నిపుణుల సేవలు, మాతా శిశు సంరక్షణ, అత్యవసర సేవలు ఇలా ప్రతి విభాగంలోనూ సామర్థ్యాన్ని పెంచే చర్యలు కొనసాగుతున్నాయి.ప్రజలు ఈ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలి. ప్రభుత్వ ఆసుపత్రి మీ ఆరోగ్యానికి అందుబాటులో ఉంది.. ఆధునిక వైద్య సేవలు మీ కోసం అందుతున్నాయి.ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

# దేశవ్యాప్తంగా లంచ్ అవర్ నిరసనలతో హోరెత్తిన బ్యాంక్ సమ్మె

- **5 రోజుల పని దినాలు అమలు చేయాలని యు ఎఫ్ బి యు డిమాండ్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పని దినాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది బ్యాంక్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఖమ్మం నగరం పరిధిలోని బ్యాంక్ శాఖల్లో విధులు బహిష్కరించిన ఉద్యోగులు, ఆయా ప్రధాన కార్యాలయాల ఎదుట లంచ్ అవర్ నిరసన కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహించి నినాదాలతో హోరెత్తించారు.గత 11 ఏళ్లుగా రోజుకు 14 నుంచి 15 గంటల పాటు అదనపు పని ఒత్తిడితో ఉద్యోగులు తీవ్ర మానసిక, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారానికి 5 రోజుల పని విధానం ఏకైక పరిష్కారమని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. 2024లో జరిగిన 12వ ద్వైపాక్షిక (బైపార్టితే ) ఒప్పందంలో ఈ డిమాండ్‌ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నేటికీ తుది నిర్ణయం తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సెప్టెంబర్ 9, 10 తేదీల్లో సెంట్రల్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చలు సైతం విఫలమవ్వడంతోనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు.సమ్మెలోని ప్రధాన డిమాండ్లు:5 రోజుల పని దినాలు: వారానికి 5 రోజుల పని విధానాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే అమలు చేయాలి.వివక్షాపూరిత పి ఎల్ ఐ ఉపసంహరణ: పెర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ పంపిణీలో స్కేల్–III వరకు ఒక రకంగా, స్కేల్–IV అంతకంటే పైస్థాయి అధికారులకు మరోలా వివక్ష చూపే విధానాన్ని ఉపసంహరించి, ఐ బి ఏ ఆధ్వర్యంలో సమగ్ర చర్చలు జరపాలి.పెండింగ్ సమస్యల పరిష్కారం: బ్యాంకింగ్ రంగంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మిగిలిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలి.ఈ కార్యక్రమంలో యు ఎఫ్ బి యు నాయకులు ఎస్.కె. ఇబ్రహీం, టి. రాజేష్, కె. రాంబాబు, శ్రీకాంత్, ఆర్. శివకుమార్, జి. వెంకటరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.ట్రేడ్ యూనియన్ల పూర్తి మద్దతు:ఉద్యోగుల సమ్మెకు పలు కార్మిక సంఘాలు సంపూర్ణ సంఘీభావం ప్రకటించాయి. సిఐటియు నాయకులు కళ్యాణం వెంకటేశ్వర్లు, ఎఐయుటియుసి జిల్లా అధ్యక్షుడు సింగి నరసింహారావు,ఎఐటియుసి మహిళా నాయకురాలు సీతామహాలక్ష్మి , బిఎస్ఎన్ఎల్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు తిరుమలాచారి, టియుసిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. పుల్లయ్యలు పాల్గొని బ్యాంక్ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తమ మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

## డొంక రోడ్డు పనులకు శ్రీకారం

- **పనులు ప్రారంభించిన సర్పంచ్ చిన్నయ్య నాయక్**



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీ పరిధిలో రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా మంజూరైన డొంక రోడ్డు పనులను శుక్రవారం సర్పంచ్ చిన్నయ్య నాయక్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మండలానికి మంజూరైన 200 డొంక రోడ్లలో భాగంగా కొర్లబోడు తండాకు రూ.40 లక్షల క్రికెట్ సి ఆర్ ఆర్ గ్రాంట్ మంజూరైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ నిధులతో కొర్లబోడు తండా క్రిమిటోరియం నుంచి పీపీవీ వరకు, అలాగే గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి భూక్యా వీరన్న వ్యవసాయ క్షేత్రం వరకు రెండు డొంక రోడ్లను నిర్మించనున్నారు. పనులు ప్రారంభం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమ వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు సులభతరం కానున్నాయని తెలిపారు. రోడ్ల మంజూరుకు సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కొర్లబోడు తండా రైతులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు భూక్యా మల్సూర్, ఉపసర్పంచ్ బానోత్ భీంల నాయక్, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బానోత్ కోటేష్‌నాయక్‌తో పాటు గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాల క్రీడల్లో సత్తా చాటిన మామునూరు క్రీడాకారులు



**ఎర్రుపాలెం. ప్రజా జ్యోతి** ఈనెల 8,9 తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమవరంలో జరిగిన మండల స్థాయి పాఠశాల క్రీడలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామునూరు బాల బాలికలు..కబడ్డీ, ఖో –ఖో వాలీబాల్ ,సీనియర్, జూనియర్ విభాగంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ లో, ఏడు బహుమతులు సాధించినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకమ్మ, శుక్రవారం తెలిపారు. పాఠశాలలో క్రీడాకారులకు అభినందన సభ నిర్వహించి, మాట్లాడారు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. మామునూరు పాఠశాల నుండి నలుగురు క్రీడాకారుల జిల్లా స్థాయికి ఎంపికయ్యారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ కుమారి, ఫిజికల్ డైరెక్టర్ జమలయ్య,కోట బాబి, శంకర్, లక్ష్మీ తిరుపతమ్మ, మద్దిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, కాంతమ్మ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు జన్మదిన వేడుకలు

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు జన్మదిన వేడుక సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొండ మైపాల్, సర్పంచుల సంఘం అధ్యక్షులు బోడ వీరు నాయక్మా,ర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, భారీ వీరభద్రం, చాట్ల పరుశురాం, అయిత గాని. నాగేశ్వరరావు, బాదావత్ రవి, కందునూరి మంగమ్మ, మల్లేశ్వరరావు,గ్రామ శాఖ అధ్యక్షులు కుర్రి వెంకటేశ్వర్లు, పల్లెబోయిన శ్రీనివాస్, ఇంటూరి పుల్లయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## డ్రైనేజీ కాలువ మధ్యలో కరెంట్ స్తంభం.. ఇదేం నిర్మాణం?



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** బూడిదంపాడు గ్రామంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.80 లక్షల వ్యయంతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. అయితే నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న కాల్వర్ట్ మధ్యలోనే విద్యుత్ స్తంభం ఉండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాలువ నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ విద్యుత్ స్తంభాన్ని తొలగించకపోవడంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులు చేపట్టే సిబ్బందితో పాటు సంబంధిత అధికారులు కూడా ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ స్తంభం కాలువ మధ్యలో ఉండటంతో భవిష్యత్తులో రాకపోకలకు, డ్రైనేజీ నిర్వహణకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను పరిశీలించి, విద్యుత్ స్తంభాన్ని తొలగించి, నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని మీనవోలులోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్లో విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను బనిగండ్లపాడు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి సహాయ సహకారాలతో శుక్రవారం వితరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాల వల్ల కలిగే నీటి, పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశంతో మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులకు అందజేసినట్లు శ్రీ జంగా గురునాథరెడ్డి తెలిపారు.ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల చైతన్యం కల్పిస్తే భవిష్యత్తులో కాలుష్యరహిత వాతావరణాన్ని నిర్మించగలమని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ బి. సూర్యనారాయణ రావు మరియు డైరెక్టర్ బి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

## వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇవ్వాలి



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చి పంటలను కాపాడాలని, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం,తెలంగాణ రైతు సంఘం ల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏ డి ఏ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ, డి .ఈ. సిహెచ్ నాగేశ్వరరావు, ఏ డి ఏ వెంకట్ కు విద్యుత్ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు మాట్లాడుతూ రైతుల వ్యవసాయ తక్షణమే వ్యవసాయానికి 24 గంటల కరెంటును అందజేయాలని కోరుతూ సిపిఎం,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇచ్చి, రైతులను ఆదుకోవాలని ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో విద్యుత్ కొరత వల్ల నీళ్లు లేక వరి, మిర్చి, పత్తి, పప్పు ధాన్యాలు, వంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని, వీటికి తోడు పొడి వాతావరణం ఎక్కువ ఉండటం వల్ల పంటలు ఎండు ముఖం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మండలంలో వరి 30 వేల ఎకరాలు, మిర్చి 4000 ,ఎకరాలు పత్తి 8 వేల ఎకరాలలో పంటలు వేశారని, పాలేరు జలాశయంలో నీటి నిల్వలతో బావుల్లో, బోరు బావుల్లో, నిండుగా నీళ్ల ఊట ఉన్నందున పంటలు ఎండకుంట విద్యుత్ మోటార్ల ఆన్ చేద్దామని రైతు పంట పొలాలకు వోల్టేజ్ కారణంగా రైతుల వ్యవసాయ విద్యుత్ మోటర్లు కాలిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల నియోజకవర్గం, పక్క జిల్లాల్లో వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందిస్తున్నారని, కానీ పాలేరు నియోజకవర్గంలో మాత్రం కనీసం వ్యవసాయానికి 8 గంటల నాణ్యమైన కరెంటు కూడా అందించలేకపోతున్నారని తక్షణమే మంత్రి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గాల్లోని వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, సిపిఎం నాయకులు శీలం గురుమూర్తి,కర్ణబాబు,మూడు గన్య నాయక్, జవ్వాజి శీను, సోమనబోయిన కృష్ణయ్య, ఊడుగు వెంకన్న, ఎర్రబోయిన సురేష్, ఎస్ .కే బాబు, బాసు నాయక్, గూగులోత్ నాగేశ్వరరావు, వైరంగయ్య,వెన్ను ఉపేందర్, మాధవరావు, సురేష్ ఉపేందర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు సహకారించాలి

- శాంతి కమిటీల సమన్వయ సమావేశంలో పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వినాయక నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాన్ని శాంతి సామరస్యాన్ని కాపాడుకుంటూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ సూచించారు. సెప్టెంబర్ 14 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ నవరాత్రుల ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పీస్ కమిటీలతో వినాయక నవరాత్రి విగ్రహాల ఏర్పాట్లు, బందోబస్తుపై పోలీసు కమిషనర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... కమిషనరేట్ పరిధిలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మతపరమైన సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలు పరస్పరం సహకరించుకోవాలన్నారు. అదేవిదంగా సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, తప్పుడు ప్రచారాన్ని నమ్మకుండా ప్రజలకు అవగాహన కల్పించడం. అనుమానాస్పద సమాచారం లేదా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.గణేష్‌నవరాత్రుల ఉత్సవాలు శాంతియుతంగా, సురక్షితంగా,భక్తిశ్రద్ధలతో జరిగేలా భద్రతకు సంబంధించి, పోలీసు,నగరపాలక సంస్థ , అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు.గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాంతి కమిటీ సభ్యులు పోలీసులు సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం సమయంలో నిర్ణయించిన మార్గాలు,సమయాలను తప్పనిసరిగా పాటించాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మతపరమైన సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మోహన్ బాబు,బాలకృష్ణ భానుప్రకాష్ పాల్గొన్నారు.

## నిష్కలంక యోధులు రావెళ్ల

- తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల రామారావు

**బోనకల్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తామ్రపత్ర గ్రహీత రావెళ్ల జానకీరామయ్య నిష్కలంక యోధులని తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షులు జక్కుల రామారావు కొనియాడారు. మండలంలోని చిరునోముల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు జానకీరామయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి వారోత్సవాలను సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కుల రామారావు మాట్లాడుతూ.. జానకీరామయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. ఆంధ్ర మహాసభను నిర్వహించడంతో పాటు రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. వత్సవాయి మండలంలోని వేములనర్వ క్యాంపును నిర్వహించడంలోనూ ఆయన ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. నాటి పోరాట యోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు ఆకెన పవన్, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, చిరునోముల సీపీఐ గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, టీడీపీ నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ యువజన నాయకులు బిరెల్లి కార్తీక్, నారపోగు బాబురావు, బత్తినేని నాగేశ్వరరావు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి. లో ముగిసిన అంతర్గత స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

విద్యార్థుల ఆలోచనలనుంచి ఆవిష్కరణ వరకు ప్రతిభను వెలికితీసే గొప్ప వేదిక స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (యస్.ఐ.హెచ్) అని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అంతర్గత యస్.ఐ.హెచ్ – 26 పోటీలలో ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులనుద్ధేశించి ప్రసంగిస్తూ దేశ వ్యాప్తంగా విద్యార్థులలోని సృజనాత్మకత, ఆవిష్కరణలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం విద్యార్థులు దేశంలోని వివిధ రంగాలకు సంబందించి వాస్తవిక సమస్యలకు సాంకేతిక




పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినూత్న పరిష్కారాలను రూపొందించే జాతీక స్థాయి కార్యక్రమం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు.అంతర్గత యస్.ఐ.హెచ్ లో భాగంగా తమ కళాశాలలోని 78 జట్లు పాల్గొనగా 48 జట్లను ఎంపికచేసి జాతీయ స్థాయి పోటీలకు పంపినట్లు తెలిపారు.భారతదేశపు విద్యామంత్రిత్వశాఖ,ఎ.ఐ.సి.టి.ఈ., ఐ.ఐ.సి. సంయుక్తంగా నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు బృంధాలుగా పనిచేస్తూ సమస్య గుర్తించి,పరిశోధన చేసి ప్రోటోటైప్,కోడింగ్, టెస్టింగ్ ద్వారా పరిష్కార మార్గాలను అన్వేషించి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం వారి సృజనాత్మకతకు పరీక్ష అని కళాశాల వైస్–ఛైర్మన్ కె.శ్రీ చైతన్య తెలిపారు.డిసెంబరులో జరుగబోయే జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ – 2026 గ్రాండ్ ఫినాలే విజేతలకు 1.50 లక్షల బహుమానంతో పాటు సర్టిఫికెట్లు అందిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. సైబర్ నేరలను అరికట్టడంలో భాగంగా ట్రూఓక్స్, ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఎ.ఐ. ఆధారిత స్పెక్ట్రాయక్స్, బయోటెక్ అనుబంధిత ఇన్‌విక్టస్ వంటి వివిధ సామాజిక సమస్యలకు తమ కళాశాల విద్యార్థులు ఆచరణ రూపం దాల్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, కళాశాల ఇన్నోవేషన్ సెల్ ఇంఛార్జ్ పి. అశ్విని, జి. ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాటంతోనే నిజాం పాలన అంతం

- పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం
- సాయుధ పోరాట వారోత్సవాల్లో సిపిఐ నేత బాగం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కమ్యూనిస్టుల పోరాటాలతోనే నిజాం రక్కసి పాలన అంతమైందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లేకుంటే భారతదేశపు నడిబొడ్డున ఇప్పటికీ నిజాం రాజ్యం కొనసాగుతూనే ఉండేదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే సువర్ణక్షరాలతో లిఖించదగిన ఈ మహత్తర పోరాటంలో నాలుగువేల మంది – అమరులయ్యారని అనేక గ్రామాలు విముక్తి చేయబడ్డాయని, దొరలు, జమీందార్ల పాలన అంతమైందని ఆయన తెలిపారు. –తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను శుక్రవారం ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహం వద్ద ప్రారంభించారు. పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పూలమాల వేయగా పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ సాయుధ పోరాటం ఒక చారిత్రిక ఘట్టమన్నారు. తెలంగాణలో మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలన నిర్బంధాలు, వేధింపులు మధ్య సాగేదని ఎవరికి స్వేచ్ఛ లేదని నిజాం సైన్యాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో దొరలు, భూస్వాములు ప్రజల చేత వెట్టి చాకిరి చేయించుకునే వారని భూమి మొత్తం వారి చేతుల్లోనే కేంద్రీకృతమైందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో 11 సెప్టెంబర్ 1947న రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం –మోహినుద్దీన్ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. సాయుధ పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారని మూడువేల గ్రామాలు భూస్వాముల చెర నుండి విముక్తి చేయబడ్డాయన్నారు.సాయుధ పోరాటం ద్వారా తెలంగాణలో భూమి పేదల పరంమైందని హేమంతరావు తెలిపారు. సాయుధ పోరాటం కేవలం నిజాం అంతానికి కాకుండా తెలంగాణలో ఒక –నూతన సంస్కృతి,సాంప్రదాయానికి తెర లేపిందని ప్రజలు స్వేచ్ఛావాయువులను పీల్చారన్నారు. భూమి, భుక్తి, విముక్తి నినాదంగా సాగిన ఈ సాయుధ పోరాటంలో అనేక మంది అమరులయ్యారని వారి త్యాగాలు అజరామరమన్నారు.ఇప్పుడు –దేశంలో అప్రకటిత నిర్బంధం కొనసాగుతుందని ప్రశ్నించే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని హేమంతరావు –ఆరోపించారు.పేరుకు ప్రజాస్వామ్యం అమలులో ఉన్న నిర్ణయాలు అప్రజాస్వామికంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నిస్తే దిమాగి నక్సల్స్ గా ముద్ర వేసి నిర్బంధించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక పక్క మతతత్వం పెరుగుతుండగా మరో పక్క ఆర్థిక అంతరాలు పెరిగి ఈ దేశంలో సంపద పోగుపడుతుందన్నారు. సమాజ రక్షణకు బడుగు, –బలహీన వర్గాలకు అండగా పోరాటాలు సాగించేందుకు సాయుధ పోరాట చరిత్ర దోహదపడాలన్నారు. అనాటి అమరుల "త్యాగాలను స్మరించుకుని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని హేమంతరావు పిలుపునిచ్చారు.పాలకుల ప్రజా వ్యతిరేక – విధానాలపై సమరశీల పోరాటాలకు సాయుధ పోరాట వారోత్సవాలు నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర –సమితి సభ్యులు యర్రాబాబు,ఎస్కె జానిమియా,ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్,మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, దొండపాటి రమేష్, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహలక్ష్మి, తోట రామాంజనేయులు, కూచిపూడి రవి, ఏనుగు గాంధీ, మిడికంటి వెంకటరెడ్డి, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, –వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

- బోనకల్ ఎస్ఐ మాచినేని రవి

**బోనకల్, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరి అని బోనకల్ ఎస్సై మాచినేని రవి అన్నారు. బోనకల్ మండల వినాయక విగ్రహ ప్రతిష్ఠాపకులకు, ఉత్సవ కమిటీ సభ్యులు రాబోయే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే వారు తప్పనిసరిగా బోనకల్ పోలీస్ వారి అనుమతి పొందిన అనంతరం మాత్రమే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.విగ్రహ ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు పోలీస్ శాఖ సూచించిన నియమ నిబంధనలు, భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రదేశాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి డీజే లకు అనుమతి ఇవ్వబడదనీ



అన్నారు. అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్స్ వినియోగించి ప్రజలకు ఇబ్బంది కలిగించ చూడదని తెలిపారు. పోలీస్ శాఖ సూచించిన సమయాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి గొడవలు, వివాదాలు, అసాంఘిక కార్యకలాపాల జరగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తమ కార్యక్రమాల నిర్వహణకు బాధ్యత వహించాలనీ తెలియజేశారు.పోలీసు వారి నిబంధనలను ఉల్లంఘించి, ప్రజలకు అసౌకర్యం కలిగించినా,శాంతిభద్రతలకు భంగం కలిగించినా లేదా గొడవలకు పాల్పడినా, సంబంధిత వ్యక్తులు, బాధ్యులైన ఉత్సవ కమిటీ సభ్యులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడుననీ సూచించారు. బోనకల్ మండల ప్రజలు, వినాయక విగ్రహ ప్రతిష్ఠాపకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు సహకరిస్తూ, ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా, ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని బోనకల్ ఎస్సై మాచినేని రవి తెలిపారు.

# సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

- బిజెపి తప్పుడు ప్రచారాన్ని కమ్యూనిస్టు లు తిప్పి కొట్టాలి
- దేశంలో అతిపెద్ద బకాసురుడు, భయంకరుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- మతోన్మాద విధానాలతో దేశం విచ్ఛిన్నం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



**బోనకల్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని తెలంగాణ సాయుధ పోరాటాన్ని కూడా బిజెపి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని ఈ తప్పుడు ప్రచారాన్ని కమ్యూనిస్టు శ్రేణులు తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. భారతదేశంలో అత్యంత భయంకరుడు, అతిపెద్ద బకాసురుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని, మతోన్మాద విధానాలతో దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేస్తున్నాడని పోతినేని ఘాటుగా విమర్శల వర్షం కురిపించారు. మండల కేంద్రంలోని వివిఆర్ గార్డెన్లో సిపిఎం మధిర డివిజన్ విస్తృత సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ... వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిందన్నారు. నైజాం నవాబు ప్రజాకారుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగిందన్నారు. ఈ పోరాటం కమ్యూనిస్టులు మాత్రమే చేశారన్నారు. కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటం పై తప్పుడు ప్రచారానికి దిగిందని విమర్శించారు. దీనిని హిందూ ముస్లిం పోరాటంగా బిజెపి ప్రచారం చేస్తుందని విమర్శించారు. చాకలి ఐలమ్మ ఈ పోరాటంలో కీలక పాత్ర నిర్వహించిందన్నారు. దున్నేవానికే భూమి అనే నినాదంతో ఈ పోరాటం కొనసాగిందని 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టిందన్నారు. నైజాం నవాబు కింద 50 లక్షల భూమి ఉందన్నారు. పోరాటంతో 3000 గ్రామాలు విముక్తి అయ్యాయన్నారు. బిజెపి ప్రభుత్వం హిందూ సమ్మేళనం పేరుతో దేశాన్ని విచ్చనం చేసేందుకు కుట్ర పన్నుతుందని విమర్శించారు. నీట్ ప్రశ్నా పత్రాల లీకేజీ సందర్భంగా విద్యార్థులపై బీజేపీ ప్రభుత్వం కర్కాశంగా లాటిచార్జి చేసిందన్నారు. 23 లక్షల మంది నీటి పరీక్షలు రాస్తే ప్రశ్నాపత్రం లీకేజీ ఫలితంగా 25 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న అన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 390 రోజులపాటు ఢిల్లీలో రైతులు ఆందోళన నిర్వహించారన్నారు. దాని ఫలితంగానే ఆ చట్టాలను ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. కమ్యూనిస్టులపై బిజెపి ప్రభుత్వం విషం కక్కుతుందన్నారు. మధిరలో అనేకమంది ఎమ్మెల్యేలుగా పనిచేశారని కానీ ఏ ఎమ్మెల్యేకి కమిషన్ ఎమ్మెల్యేగా పేరు రాలేదని కానీ ప్రస్తుత డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు మాత్రం కమిషన్ మంత్రిగా పేరు వచ్చిందని ఎద్దేవా చేశారు. గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన ప్రతి ఒక్కరు మధిరకు మంచి పేరు తీసుకువస్తే మల్లు భట్టి విక్రమార్క మాత్రం కమిషన్ మధిరగా మార్చారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలోనే జేఎన్టీయూ యూనివర్సిటీ కి 46 సార్లు ఎన్నికలు జరిగితే 44 సార్లు ఎస్ఎఫ్ఐ విజయం సాధించింది అన్నారు.

## చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి

- ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు



**కల్లూరు, సెప్టెంబర్ 11 : ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించనున్న కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి ఆర్యవైశ్య బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వసుమతి సీతచందర్రావు పిలుపునిచ్చారు. ఉదయం 8 గంటలకు ఉప్పల్ భాగాయత్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భవన సముదాయాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీనివాస కళ్యాణం ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల ప్రతినిధులు యువజన మహిళా సంఘాలు సేవాదళ్ రాజకీయ విద్యా విభాగాల సభ్యులు జిల్లా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పసుమర్తి సీతచందర్రావు కోరారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ జిల్లా న్యాయాధికారి సేవా సంస్థ చైర్మన్ నాగరాజు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** నేడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయాధికారి సేవా సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10.00 గంటలకు ఖమ్మం న్యాయ సేవా సదన్ నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ను రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకోవచ్చని జిల్లా న్యాయాధికారి సేవా సంస్థ చైర్మన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎల్నినో ప్రభావం రైతులు ఆవేదన

- నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- పాలా నాగ సురేంద్రరెడ్డి(బీజేపీ జిల్లా కార్యదర్శి)



**వేంసూరు, సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి** మండలంలోని కందుకూరు గ్రామంలో ఎల్నినో ప్రభావంతో నష్టపోయిన పంటలను బీజేపీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి పాలా నాగ సురేంద్ర రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యాలయ సంయుక్త కార్యదర్శి గొర్ల శ్రావణ్ కుమార్ రెడ్డి రైతులతో మాట్లాడి పంటల పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాలా నాగ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసి ఉంటే విపత్తుల సమయంలో రైతులకు నష్టపరిహారం అందేదన్నారు. కౌలు రైతులు ఎకరాకు భారీగా పెట్టుబడులు పెట్టి నష్టపోయారని పేర్కొన్నారు.సీనియర్ నాయకుడు దొడ్డపనేని కృష్ణయ్య మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ప్రకటనలకే పరిమితమైందని, వేంసూరు మండలానికి ఇప్పటివరకు సాగునీరు అందలేదని విమర్శించారు. ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో: మండల అధ్యక్షుడు గొర్ల ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాసరావు, నాయకులు కొప్పుల మధుసూదన్ రెడ్డి, బండి వెంకటరెడ్డి, చల్లా అప్పిరెడ్డి, బండి ప్రభాకర్ రెడ్డి, తుమ్మూరు చంద్రమోహన్ రెడ్డి, ఖమ్మంపాటి వెంకటేశ్వరరావు, బండి చెన్నకేశవరెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అల్పాహారం పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ యర్ర రమేష్





**వేంసూరు సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి** మండలంలో గల లింగపాలెం గ్రామం లో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం అందించడంతో పాటు చదువుపై ఏకాగ్రత పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అల్పాహార పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని లింగపాలెం సర్పంచ్ యర్రా రమేష్ అన్నారు. హరే రామ హరే కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో పథకాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు.వేంసూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఆరు రోజుల పాటు ఉదయం విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం లింగపాలెం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో కలిసి అల్పాహారం తిని నాణ్యతను పరిశీలించారు. ఉదయం వేళ ఆకలితో ఉండకుండా పోషకాహారం అందించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యంతో పాటు చదువుపై ఆసక్తి, ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు.మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం ప్రయోజనం చేకూరుతుందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉప సర్పంచ్ గన్నేని సురేష్, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షురాలు కొప్పుల ప్రమీల, ప్రధానోపాధ్యాయులు మోహన్ చేతుల మీదుగా యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ముందస్తు 'హిందీ దివస్' వేడుకలు



**ముదిగొండ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి )** స్థానిక న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు హిందీ దివస్ వేడుకలను శుక్రవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్ ఛార్జ్ పరశురామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్ ఛార్జ్ పరశురామ్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు, జాతీయ సమగ్రతకు హిందీ భాష బలమైన వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు. "ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్" సాధనలో హిందీ భాష కీలక పాత్ర పోషిస్తుందని, హిందీతో పాటు ఇతర భాషలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు తమ జ్ఞాన పరిధిని మరింత విస్తరించుకోవచ్చని సూచించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు హిందీలో ప్రసంగాలు, గీతాలాపన, స్కిట్లు తదితర సాంస్కృతిక ప్రదర్శనలతో తమ ప్రతిభను చాటారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో భాషపై ఆసక్తిని పెంపొందించేలా కృషి చేస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు షాహినా బేగంను విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు షాహినా బేగం, కవిత, షఫీ, సరస్వతి, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు

**ముదిగొండ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి )**ముదిగొండ మండలంలోని గోకినేపల్లి గ్రామంలో శుక్రవారం ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు మరియు అధికారులు రైతులకు పలు కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రధానంగా వరి, పత్తి పంటల్లో ఆశించే వివిధ రకాల చీడపీడలు, వాటి నివారణా చర్యలను వివరించారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీల సరైన వినియోగం మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు. పెట్టుబడి, శ్రమను ఆదా చేసే వరిలో నేరుగా విత్తనం వేసే (డైరెక్ట్ సీడింగ్) పద్ధతులపై రైతులకు దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆత్మ పీడీ (పి .డి .) సరిత, ఎఫ్ టీసీ ఏడీఏ (ఏఫ్ .టి .సి ఏ డి )వాణి, ఎఫ్ టీసీ ఏడీ (ఏఫ్ .టి .సి ఏ డి ) అరుణ జ్యోతి, మండల వ్యవసాయ అధికారి సరిత, ఏఈవో (ఏ ఈ .ఓ ) వాసంతి, ఏటీఎం (ఎటిఎం ) రమేష్ తో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 30లక్షల చెక్కు అందజేత




**కారేపల్లి, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని వెంకిటియా తండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బానోతు దేవల నాయక్, సర్పంచ్ భానోత్ బూలి కుమారుడు బానోతు నవీన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ గత నెల రోజుల క్రితం అటవీ దొంగలు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి విధి నిర్వహణలో మృతి చెందాడు. శుక్రవారం జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా మృతుని భార్య భానోతు ప్రమీల దేవి కి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసిఎఫ్ వినయ్ కుమార్, సీఎఫ్ సునీల్ ఎస్ హేరేమత్తు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చేతుల మీదుగా హైదరాబాదులో 30 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు నవీన్ విధి నిర్వహణలో మృతి చెందాడు, ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేము. మృతుని కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున రావాల్సిన ఇతర లావాదేవీలు అన్ని కూడా త్వరగా మృతుని కుటుంబానికి అందజేస్తామని, మృతుని భార్యకు తప్పక ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మృతుని కుమారుడు, కుమార్తె, మండల నాయకులు అడ్డగోడ ఐలయ్య,అడపా పుల్లారావు,మంగళం కంపెనీ ఎండి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడి విద్యార్థులకు బూట్లు పంపిణీ



**వేంసూరు, సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలో గల భరణిపాడు గ్రామంలోని సర్కారు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బూట్లు,సాక్సులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజనరావు,గ్రామ సర్పంచ్ పర్సా ప్రసాదరావు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందపాటి మహేశ్వరరెడ్డి,అమ్మబడి చైర్మన్ ఎంద్రపాటి రజనీ,కాంగ్రెస్ నాయకులు బొంతు మోహన్ రావు,మిడ్ డే మీల్స్ వర్కర్ సాధు సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ నాసిర్ భీ కి ఘన నివాళి

- **నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా**



**ముదిగొండ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి )**ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు షేక్ సైదులు సతీమణి షేక్ నాసిర్ బి పార్థివదేహానికి పుష్పగుచ్చాలు తో నూర్ భాష దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ భాష పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మేకపోతుల వెంకయ్య వార్డు సభ్యులు ఊటుకురి రామారావు , ఊటుకూరి యాలాద్రి , పిచ్చయ్య,మేకపోతుల సత్యం ,షేక్ హాసన్ రాధాకృష్ణ నాగుల్ మీరా,ముప్పిడి సర్వయ్య ,ముప్పిడి స్వామి , దుగ్గి వీరయ్య ,మునగాల గోపి ,ఉడుం సైదులు,కుమ్మయ్య మరియు కుటుంబ సభ్యులు పార్టీ కార్యకర్తలు మైనార్టీ సెల్ నాయకులు నివాళులు అర్పించారు.

## బేటీ బచావో -బేటీ పడావో కార్యక్రమంలో మెన్స్ట్రువల్ హైజీన్ అవగాహన







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మద్దులపల్లిలోని టీజీస్వరేస్ – జేసీజీ కుసుమంచి కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థినులకు మెన్స్ట్రువల్ హైజీన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు మరియు కిశోర బాలికల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం మరియు విద్యకు ప్రాధాన్యత కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా రుతుస్రావం అనేది బాలికల్లో సహజంగా జరిగే శారీరక ప్రక్రియ అని, దీనిపై ఎలాంటి అపోహలు, భయాలు లేదా సంకోచాలు పడాల్సిన అవసరం లేదని అవగాహన కల్పించారు.ముఖ్యమైన ఆరోగ్య, పరిశుభ్రత సూచనలు:పరిశుభ్రత నియమాలు: రుతుస్రావ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, శానిటరీ న్యాపకిన్లను సరైన విధంగా ఉపయోగించడం, నిర్ణీత వ్యవధిలో వాటిని మార్చడం, వాడిన న్యాప్కిన్లను సురక్షితంగా పారవేయడం గురించి వివరించారు.ఆరోగ్య సంరక్షణ: ప్రతిసారీ చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన నీటిని వినియోగించడం ద్వారా సంభవించే వివిధ ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. పోషకాహారం: రక్తహీనత నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ కలిగిన పోషకాహారంతో పాటు ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.వైద్య సహాయం: రుతుస్రావ సమయంలో తీవ్రమైన కడుపు నొప్పి, అధిక రక్తస్రావం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.రుతుస్రావం కారణంగా బాలికలు పాఠశాలకు దూరం కాకుండా, వారి చదువు నిరంతరాయంగా కొనసాగేందుకు కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,సమాజం పూర్తి సహకారం అందించాలని అధికారులు పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ అంశాలపై తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు.పాల్గొన్న అధికారులు, సిబ్బంది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి అపూర్వ మంద, జిల్లా సంక్షేమాధికారి ఎ . ప్రమీల, టీజీస్వరేస్ – జేసీజీ ప్రిన్సిపల్ శ్రీమతి కె . శ్రీలత, పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ శ్రీమతి కనకదుర్గ, షీటీమ్ సభ్యులు, డిహెచ్ఈ డబ్ల్యు, డిఎంసీ సిబ్బంది (ఎస్.డి. సమీన్, జి.ఎస్.పి. ప్రమీల, ఆర్. వాసంతి, కె. సతీష్), సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు , పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా బెల్లంకొండ సంగీత

- **అభినందించిన జిల్లా, మండల బిజెపి నాయకులు**




**బోనకల్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఖమ్మం జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ సంగీత నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంద సరస్వతి చేతులు మీదుగా నియామక పత్రాన్ని శుక్రవారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మహిళల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని సంగీత అన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, మహిళల హక్కులు, సాధికారత, భద్రత కోసం కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను పార్టీతో మరింతగా అనుసంధానం చేసి, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, మహిళా మోర్చా నాయకులకు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సంగీతకు పలువురు బీజేపీ జిల్లా, మండల నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు ఆమెను అభినందించారు.

## ఖమ్మం జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా కొత్తపల్లి వసంత రవి



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 11 :** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా కొత్తపల్లి వసంత రవిని నియమించారు. ఈ మేరకు ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన, బీజేపీ జాతీయ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మండ సరస్వతి సమక్షంలో కొత్తపల్లి వసంత రవికి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు. మహిళా మోర్చాను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. మహిళలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, మహిళలను పెద్దఎత్తున పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కొత్తపల్లి వసంత రవి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, మహిళా మోర్చా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఆమె నియామకం పట్ల పార్టీ నాయకులు, మహిళా మోర్చా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

- **కల్లూరు ఎస్సీ వసతి గృహంలో బ్యాగులు దుప్పట్లు, బూట్లు పంపిణీ**

**కల్లూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** కల్లూరులోని ఎస్సీ వసతి గృహ విద్యార్థులకు డివిజనల్ స్థాయి సంక్షేమ అధికారి వీరన్న ఆధ్వర్యంలో బ్యాగులు దుప్పట్లు బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి ఉన్నత శిఖరాలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దుప్పట్లు అందించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భాగం నీరజదేవి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్, పుర కౌన్సిలర్లు రాధా వీరస్వామి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, కల్లూరు మండల నాయకులు యాస శ్రీకాంత్, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోడూరి కిరణ్, వాలంటీర్లు సుందరావు, బాబురావు పాల్గొన్నారు.



# బాలల పరిరక్షణకు సమన్వయంతో పనిచేయాలి

- డిప్యూటీ తాహసిల్దార్ అజ్మీర లక్ష్మణ్



**బోనకల్, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** :బాలల విద్య, రక్షణ, హక్కుల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ శాఖలు, కమ్యూనిటీ ఆధారిత సంస్థలు , స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మండల డిప్యూటీ తాహసిల్దార్ అజ్మీరా లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్సి సెంటర్ నందు నిర్వహించిన స్టేక్‌హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ అజ్మీర లక్ష్మణ్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, సిడిపిఓ షకీరా బేగం, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, బోనకల్ పోలీస్ కానిస్టేబుల్ ఆదిత్య హాజరయ్యారు. బాలల విద్య, ఆరోగ్యం, భద్రత రక్షణకు సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. బాలలు పాఠశాలల్లో నిరంతరం కొనసాగడం, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బాల కార్మికత్వం, బాల్య వివాహాల నివారణ, బాలలపై హింస, దోపిడీని అరికట్టడం, బాలల ఆరోగ్యం, పోషణ, బాలల హక్కులపై తల్లిదండ్రులు సమాజంలో అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.అదేవిధంగా గ్రామస్థాయిలో బాలలకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లడం, అవసరమైన సందర్భాల్లో పిల్లలకు తక్షణ సహాయం అందించడం, పాఠశాలలు,తల్లిదండ్రులు,ప్రభుత్వ శాఖలు,సమాజం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. చైల్డ్ రైట్స్ ప్రతినిధులు విజయ్ కుమార్, సురేష్, అరుణ, నరసమ్మ, గురవమ్మ, రాణి, లాల్ బి, ఉషా పాల్గొని బాలల హక్కుల పరిరక్షణ, విద్యా హక్కు, బాలల రక్షణ వ్యవస్థలను గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై తమ సూచనలు అందించారు. బాలల సమస్యల పరిష్కారంలో ఒక్క ప్రభుత్వ శాఖ మాత్రమే కాకుండా అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలు, సిపిఓలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, తల్లిదండ్రులు, సమాజం సమిష్టిగా పనిచేసినప్పుడే స్థిరమైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రతి బాలుడు బడిలో ఉండాలి . ప్రతి బాలుడు సురక్షితంగా ఉండాలనీ, ప్రతి బాలుడి హక్కులు పరిరక్షించబడాలనీ, అనే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా సమన్వయ కార్యక్రమాలను కొనసాగించాలని తెలియజేశారు.

## వినాయక చవితికి పకడ్బందీ ఏర్పాట్లు

- అధికారులతో కొత్త కలెక్టర్ అజయ్ యాదవ్ సమన్వయ సమావేశం



**కల్లూరు, సెప్టెంబర్ 11 : ప్రజా జ్యోతి** వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత డివిజన్ స్థాయి శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాటు పరస్పర సమన్వయం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సమీక్షించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## మండల స్థాయి క్రీడా పోటీల్లో ఓవారాల్ ఛాంపియన్ జడ్పీయస్.యస్ మేనవోలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని భీమవరం వెంకట్ రెడ్డి ఉన్నత పాఠశాల ఈ నెల 8, 9 తారీకుల్లో జరిగిన అండర్ 17 బాల బాలికలు, అండర్ 14 బాలబాలికల క్రీడా పోటీల్లో మీనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీం ఈవెంట్స్ లో 10 బహుమతులు గెలుపొంది ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెలుపొంది. కబడ్డీ, ఖో.ఖో, వాలీబాల్ గేమ్లలో ప్రథమ బహుమతి పొందటమే కాకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థిని,విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాధికారి బి మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోటా కన్నమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కల్పన, సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, గ్రామ పెద్దలు విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులగా తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ గూడూరు సత్యనారాయణ రెడ్డిని, క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీమాతో కుటుంబానికి ఆర్థిక భరోసా

- యర్రనాగుల వీరన్న కుటుంబానికి రూ.6.60 లక్షల డెత్ క్లెయిమ్ చెక్కు అందజేత
- స్థానిక సర్పంచ్ హలవత్ వీరయ్య చేతుల మీదుగా పంపిణీ




**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** కుటుంబానికి ఆపద సమయంలో జీవిత బీమా ఆర్థిక భరోసాగా నిలుస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఖమ్మం బ్రాంచ్ ప్రతినిధులు పేర్కొన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో పాలసీదారు యర్రనాగుల వీరన్న కుటుంబానికి రూ.6.60 లక్షల డెత్ క్లెయిమ్ బీమా చెక్కును అందజేశారు. నామినీ యర్రనాగుల నందినికి స్థానిక సర్పంచ్ హలవత్ వీరయ్య, కోక్య తండా మాజీ సర్పంచ్ తేజావత్ మోహన్ నాయక్,లోక్య తండా మాజీ ఎంపిటిసి జర్పుల బాలాజీ నాయక్ ల చేతుల మీదుగా చెక్కును అందించారు. కోక్య తండాకు చెందిన యర్రనాగుల వీరన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పీఏబీ ప్లాన్ కింద పాలసీ తీసుకున్నారు. పాలసీకి సంబంధించిన ప్రీమియంగా రూ.63,060 చెల్లించినట్లు సంస్థ వివరించింది. పాలసీదారు మృతిచెందడంతో నిబంధనల ప్రకారం కుటుంబ సభ్యులకు డెత్ క్లెయిమ్ మొత్తం రూ.6,60,000 మంజూరైంది. ఈ మొత్తాన్ని నామినీకి అందజేయడంతో కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట లభించినట్లయింది.

### కుటుంబ రక్షణకు జీవిత బీమా

కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆదాయ వనరు దెబ్బతినకుండా జీవిత బీమా రక్షణ కల్పిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. నేటి భద్రతే రేపటి భరోసా అనే లక్ష్యంతో కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. బీమా పాలసీలపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ సురేష్, సంస్థ ప్రతినిధులు రాజబోయిన భరత్ కుమార్, గంగుల సతీష్,గ్రామస్థులు పాల్గొన్నారు. పాలసీదారు కుటుంబానికి వారు సానుభూతి తెలిపారు.

### ఆపద సమయంలో అండగా

జీవిత బీమా కేవలం పెట్టుబడి మాత్రమే కాకుండా కుటుంబానికి రక్షణ కవచంగా పనిచేస్తుందని, అనుకోని పరిణామాల్లో కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. బీమా పట్ల ప్రతి కుటుంబం అవగాహన పెంచుకుని తమ ఆర్థిక స్థితికి అనుగుణంగా రక్షణ పొందాలని సూచించారు.

# హింస,వెట్టిచాకిరి అణచివేతకు వ్యతిరేకంగా పుట్టిన చైతన్య జ్వాలె సాయుధ పోరాటం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు



**మధిర ప్రజా జ్యోతి** హింస, వెట్టిచాకిరి,అణచివేతకు వ్యతిరేకంగా పుట్టిన చైతన్య జ్వాలలే తెలంగాణ సాయుధ పోరాటమని సీపీఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవి బాబు ఉద్ఘాటించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మధిరలో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరజీవి వాసిరెడ్డి వెంకటపతి స్మారక స్థూపానికి సీపీఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారోత్సవాల ప్రారంభ సూచికగా బెజవాడ రవిబాబు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర చరిత్రాత్మకమని కొనియాడారు.భూమి, భుక్తి,వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు యోధులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి పోరాటాన్ని నడిపారని గుర్తుచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గార్ల, బయ్యారం, ఇల్లెందు ప్రాంతాల్లో నిజాం సర్కార్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగశాయని తెలిపారు.

### మధిర ప్రాంతంలో రజాకార్ల అరాచకాలు – ప్రజల తిరుగుబాటు

ఆనాడు రజాకార్ల తూటాలకు సుమారు 50 మంది బలయ్యారని, వారి మృతదేహాలను సైతం గ్రామాల్లో ఊరేగించి పైశాచికానందం పొందారని విచారం వ్యక్తం చేశారు.మధిర నియోజకవర్గంలోని ప్రతి పల్లె నిజాంకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిందని,మధిర సమీపంలోని అల్లీనగరం గ్రామస్తులు రజాకార్లను తరిమి తరిమి కొట్టారని గుర్తుచేశారు. దీనికి ప్రతీకారంగా రజాకార్లు మరింత భారీ సేనలతో వచ్చి ఇళ్లను తగలబెట్టారని,గోవిందపురంలోనూ ఇలాంటి దుర్ఘటనే జరిగిందని చెప్పారు.

### చేతికి దొరికిందే ఆయుధంగా... నిరంకుశత్వాన్ని ఎదిరించిన జనం

రజాకార్ల అరాచకాలతో చితికిపోయిన బతుకులు కమ్యూనిస్టు నాయకుల పిలుపుతో బందూకులు పట్టి ముందుకు కదిలాయని రవిబాబు తెలిపారు. పలుగు, పారా,కారం,రోకలి, బరిసెలు ఇలా చేతికి ఏది దొరికితే దాన్నే ఆయుధంగా మలచి,ఆడ,మగ అనే తేడా లేకుండా ప్రజలంతా సాయుధులై పోరాడారని పేర్కొన్నారు.నాటి నిజాం పోలీసులకు,రజాకార్లకు కమ్యూనిస్టులు,ఉద్యమకారులు చెమటలు పట్టించారని స్పష్టం చేశారు. మధిర ప్రాంతం నుంచి నల్లమల గిరిప్రసాద్,వాసిరెడ్డి వెంకటపతితో పాటు ఎంతో మంది నేతలు రజాకార్లను ఎదుర్కొని తరిమికొట్టారన్నారు.ఈ చారిత్రాత్మక పోరాటం ఫలితంగానే పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచగలిగామని తెలిపారు.నాలుగు వేల మంది అమరవీరుల బలిదానంతోనే ప్రజలకు విముక్తి లభించిందని చెప్పారు.రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని గుండెల్లో నింపుకుని,నేటి ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ శ్రేణులు సమరశీల పోరాటాలు సాగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రహీం, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామానుజనం, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,రమేష్,నాగకృష్ణ,నాయకర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.